06ATP27_06ATP27.qxd 10-01-2023 PM 10:29 Page 1



## చెరువులోని మట్టిని తవ్వితే లక్ష రూపాయల జరిమానా

**అగళి, జనవరి 10 ప్రభాతవార్త :** చెరువులో మట్టిని తవ్వితే లక్ష రూపాయల జరిమానాతోపాటు కేసులు కూడా నమోదు చేస్తామని ఇరిగేషన్ జేఈ తెలిపారు. అగళి చెరువులో మండలంలోని చెరువుల్లో యదేచ్ఛగా మట్టిని తవ్వడం మూలంగా చెరువు గట్లు, మరువలు బలహీన పడి వృథాగా పోతున్నాయని, చెరువుల్లో సంవత్సరం నిలవాల్సిన నీరు చిన్నగా గండి పడి అగళి చెరువు నీరు వృథా అవుతోంది. దీనంతటికీ ప్రధాన కారణం మరో పక్క మట్టిని యదేచ్ఛగా మరువ కింద భాగం నుంచి నీళ్ల వృథా అవుతున్నాయని మూడు, నాలుగు తూముల ద్వారా పోయే నీరు ప్రతి రోజు అగళి చెరువులో వృథా అవుతోంది. అందుకే ఇరిగేషన్ అధికారులు చెరువులోని మట్టిని ముట్టితే లక్ష రూపాయల జరిమానా, పకడ్బందీగా కేసులు నమోదు చేస్తామని ఇరిగేషన్ జెఇ హెచ్చరించారు.

## ట్యాక్సులు లేని బండ్లకు జరిమానా విధిస్తాం- ఎంవిఐ శివశంకర్


జరిమానా విధిస్తున్న దృశ్యం

**అగళి, జనవరి 10 ప్రభాతవార్త :** మండలంలో ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, టెంపోలు, జేసిబిలకు ట్యాక్స్ కట్టని వారికి ఇన్సురెన్స్ చెల్లించని వారికి, ఎలాంటి నిబంధనలు పాటించకుండా అక్రమంగా తిరిగే వాహనాలకు జరిమానాలు విధిస్తామని ఎంవిఐ శివశంకర్ అన్నారు. అగళి మండలంలో మంగళవారం గత రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డుప్రమాద ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గురైన వాహనాన్ని పరిశీలించిన అనంతరం ఒక జేసిబికి 25వేలరూపాయలు జరిమానా విధించారు. ఇలా మండలంలో అక్రమంగా వాహనాలు తిరిగితే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## 12న చేపల చెరువులు వేలం

**అగళి, జనవరి 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి.బ్యాడిగెర వడగుంటన పల్లి, కెంకెర, మధూడి చెరువులో చేపల వలేం వేయనున్నట్లు పంచాయితీ కార్యదర్శి ఫణికుమార్ తెలిపారు. 12వ తేది ఉదయం 10 గంటలకు ఆయా చెరువుల పరిధిలోని సచివాలయాల వద్ద ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు 5వేల వంతున డిపాజిట్ చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని వేలం పాట దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దళిత మంత్రులు రాజీనామా చేయాలి-బిజేపి చంద్రశేఖర్


మాట్లాడుతున్న బిజేపి చంద్రశేఖర్

**మడకశిర జనవరి 10 ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రూపాయలు 7వేల కోట్లు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్లింపును బిజేపి పార్టీ తప్పు పట్టిందని అందుకు నైతిక బాధ్యత వహిస్తూ జగన్ క్యాబినేట్ లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌లు తక్షణమే రాజీనామా చేయాలని బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వంలో దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించలేక తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపముఖ్యమంత్రి, మంత్రి పదవుల్లో ఉన్నారని వ్యవస్థ కోసం రిజర్వేషన్లు కాని వ్యక్తులకోసం కాదని, ఎస్సీ కార్పోరేషన్ విభజించి చైర్మన్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని,ఎస్సీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత ఉన్నప్పటికి నిధులు మళ్లించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేసిన ఎస్సీ ఎస్టీ పథకాలను ప్రారంభించాలని ఆవిధంగా దళిత నాయకులు జగన్ పైన ఒత్తిడి తీసుకురావాలని బిజేపి డిమాండ్ చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ ఎస్టీ పథకాలు అన్నీ అమలు చేయాలని అన్నారు. స్వాతంత్ర్యము సిద్ధించి 75 సంవత్సరాలు అయినప్పటికి ఈ రోజు వరకు కూడా వారికి శ్మశాన వాటికలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, లక్ష్మీనారాయణ, నారాయణ, భాణుదాస్, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## దళిత మంత్రులు రాజీనామా చేయాలి-మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ



**మడకశిర జనవరి 10 ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రూపాయలు 7వేల కోట్లు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్లింపును తెలుగుదేశం పార్టీ తప్పు పట్టిందని అందుకు నైతిక బాధ్యత వహిస్తూ జగన్ క్యాబినేట్ లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌లు తక్షణమే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వంలో దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించలేక తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపముఖ్యమంత్రి, మంత్రి పదవుల్లో ఉన్నారని వ్యవస్థ కోసం రిజర్వేషన్లు కాని వ్యక్తులకోసం కాదని, ఎస్సీ కార్పోరేషన్ విభజించి చైర్మన్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని,ఎస్సీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత ఉన్నప్పటికి నిధులు మళ్లించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేసిన ఎస్సీ ఎస్టీ పథకాలను ప్రారంభించాలని ఆవిధంగా దళిత నాయకులు జగన్ పైన ఒత్తిడి తీసుకురావాలని తేదేపా డిమాండ్ చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ ఎస్టీ పథకాలు అన్నీ అమలు చేయాలని అన్నారు. స్వాతంత్ర్యము సిద్ధించి 75 సంవత్సరాలు అయినప్పటికి ఈ రోజు వరకు కూడా వారికి శ్మశాన వాటికలు లేకపోవడం దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ అన్నారు

## మాజీ ఎమ్మెల్సీ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న వివిధ పార్టీల నాయకులు


మాజీ ఎమ్మెల్సీ సమక్షంలో టిడిపిలోకి చేరిన వివిధ పార్టీల నాయకులు

**అమరాపురం, జనవరి 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీకి చెందిన కెంకెర గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిల సమక్షంలో వైకాపా, వివిధ పార్టీలను విడనాడి తెలుగదేశం పార్టీలోకి చేరి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలుగుదేశం పార్టీ కండువా వేసి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందన్న ఉద్దేశ్యంతోనే పార్టీలోకి చేరటానికి మడకశిర నియోకవర్గంలో వివిధ పార్టీల నాయకులు టిడిపిలోకి చేరడానికి క్యూ కడుతున్నారన్నారు. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి ఏ గ్రామానికి వెళ్లిని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలిపారు. ఇందులో టిడిపిలోకి చేరిన నాయకులు నారాయణప్ప, మంజునాథ్, హనుమంతరాయ, రమేష్ , అంజినప్ప, రంగనాథ్, సీతారామప్ప తదితరులు చేరారు. ఈ కార్యక్రమం నందు నియోకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, పార్టీ సీనియర్ నాయకులు గొల్లమారన్నపల్లి రామచంద్రప్ప, లింగేగౌడ్, హనుమంతరాయ, చంద్రప్ప, వార్డు మెంబర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన పశువులు రాయచోటి పశుసంరక్షణ కేంద్రం తరలింపు


పశువులను రాయచోటికి తరలించడానికి వాహనంలో ఎక్కిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త :** కబేళాలకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న 28 పాడి పశువులను రాయచోటిలోని వరసిద్ధి వినాయక పశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. హుబ్లీ నుండి చెన్నైకు అక్రమంగా పశువులను తరలిస్తుండగా సోమవారం పోలీసులు స్థానిక జాతీయ రహదారిలో పట్టుకున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో పశువులను ప్రైవేటు గోశాలలో ఉంచగా మంగళవారం ఉదయం ఉన్నతాధికారుల ఆదేశాలతో పశువులను అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఐచర్ వాహనంలోనే గోశాల నుండి రాయచోటి పశుసంరక్షణ కేంద్రానికి తరలించారు. వాహనం వెంట ఏఎస్ఐ పాల్ ఇక్కడి నుండి రాయచోటికి బయలుదేరి వెళ్లారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


శ్రీవారి దర్శనానంతరం కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి దంపతులు

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాత వార్త :** ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మంగళవారం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో ఆయన తన సతీమణి భువనేశ్వరి, తనయుడు ప్రణయ్‌రెడ్డి ఇతర బంధుమిత్రులతో కలిసి శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వై.విశ్వేశ్వరరెడ్డి దంపతులను ఆలయ వేదపండితులు పట్టు వస్త్రాలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## బాలికల గురుకులం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సస్పెన్షన్

### -ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ


డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త :** పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మిను సస్పెన్షన్‌కు గురయ్యారు. గత నవంబర్ నెలలో గురుకులంలో నిలువ ఉండాల్సిన దానికంటే 42 బియ్యం బస్తాల బియ్యం అధికంగా ఉన్నట్లు గురుకులం తనిఖీలో డీసీఓ బాలాజీ నాయక్ గుర్తించి ప్రిన్సిపాల్ విజయలక్ష్మితోపాటు వార్డెన్ కాంతాబాయిలకు చార్జ్ మెమోలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నవంబర్ చివరి వారంతో వార్డెన్ కాంతాబాయిను సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ప్రిన్సిపాల్ విజయలక్ష్మిపై కూడా చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిక పంపిన క్రమంలో ఆమెను సస్పెండ్ చేస్తూ సోమవారం సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ జయలక్ష్మి ఉత్తర్వులు వెలువరించాలని డీసీఓ బాలాజీ నాయక్ 'ప్రభాతవార్త'కు తెలిపారు.

## జిల్లాలో 9 సంవత్సరాల్లో 4,900 మంది రైతుల ఆత్మహత్యలు..!

### -ఆమిద్యాలలో నాలుగేళ్లలో 9 మంది మంది రైతుల బలవన్మరణాలు-ఆత్మహత్యలను నివారించి జీవనాన్ని ముందుకు తీసుకెళ్లడమే జీవన రేఖ లక్ష్యం-విలేఖరులతో రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ చెరువు భానుజ


జీవనరేఖ కరపత్రాలు విడుదల చేస్తున్న గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర, రెడ్స్ సంస్థ డైరెక్టర్ చెరువు భానుజ ఇతర అధికారులు

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాత వార్త :** గడిచిన 9 సంవత్సరాల్లో ఒక్క అనంతపురం జిల్లాలోనే 4,900 మంది రైతులు ఆత్మ హత్య చేసుకున్నారని ఇందులో గత నాలుగేళ్లలో జిల్లా లోని పెద్దవడుగూరు, ఉరవకొండ మండలాల్లో 31 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడగ ఒక్క ఆమిద్యాల గ్రామంలోనే అత్యధికంగా 9 మంది ఉన్నారని రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ చెరువు భానుజ తెలిపారు. ఉరవకొండలో రైతులకు నిర్వహించిన కౌన్సిలింగ్‌కు హాజరైన ఆమె గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర, డీఆర్‌డీఏ ఏపీడీ ఈశ్వరయ్య, తహశీల్దార్ ఎస్.బ్రహ్మయ్య, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, ఏడీఏ పద్మజ, ఏఓ శశికళలతో కలిసి జీవన రేఖ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చెరువు భానుజ విలేఖరులతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి తమ సంస్థ నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి రైతు కుటుంబాల జీవన స్థితిగతులను తెలుసుకొని ఎన్ని కష్టాలు వచ్చినా వారు ఆత్మహత్యలవైపు మొగ్గు చూపకుండా వారి జీవనోపాధి మెరుగుపర్చుకునే మార్గాలను తెలియజేయడం జరుగుతోందన్నారు. ఆమిద్యాల గ్రామంలో ఎక్కువ మంది ఆలయ మాన్యం భూములు సాగు చేస్తున్న కౌలు రైతులే ఉన్నారని వారికి రైతు భరోసా వస్తోందన్నారు. వారితో సీసీఆర్ కార్డులు ఉన్నాయని వారికి బ్యాంకు ద్వారా రుణాలు అందేలా చూడటం జరుగుతుందన్నారు. ఆత్మహత్య చేసుకున్న తరువాత ఎంత డబ్బు వచ్చినా ప్రయోజనం ఉండదని చనిపోవాలన్న ఆలోచనను చంపేసి జీవించాలన్న భావన కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తమ సంస్థను కలుపుకొని జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించి రైతుల ఆత్మహత్య నివారించాలన్న ఉద్దేశంతోనే 'జీవన రేఖ'గా నామకరణం చేసి హెల్ప్‌లైన్ నంబర్లు కేటాయించారన్నారు. తాము క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నపుడు రకరకాల ఒత్తిడులను గురి కావాల్సి వస్తోందని వాటిని అదిగమించి లక్ష్యం కోసం పనిచేయడం జరుగుతోందని ఆమె వివరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం దరఖాస్తులను సిద్ధం చేస్తున్న నాయకులు


దరఖాస్తులను రడీ చేస్తున్న దృశ్యం

**అమరాపురం, జనవరి 1 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు నియోకవర్గ వ్యాప్తంగా 37 దరఖాస్తులను సిద్ధం చేసినట్లు మండల కోఆర్డినేటర్లు ఆగ్రహారం నవీన్, జయకుమార్‌లు తెలిపారు. 35 దరఖాస్తులను స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నందు హలుకూరు పంచాయతీకి చెందిన పులిరాజన్న, బసవన్నపల్లి పంచాయతీ పురుషోత్తం, శివకుమార్ లు పాల్గొన్నారు.

## రంగనాథుని దేవస్థానంలో టెంకాయల వేలం


టెంకాయల వేలం నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 10 ప్రభాతవార్త :** మండలంలోని తొండపాడు శ్రీబొలికొండ రంగనాథస్వామి దేవస్థానంలో టెంకాయలు విక్రయించేందుకు మంగళవారం వేలం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో టెంకాయల విక్రయానికి సంబంధించి వేలాన్ని నిర్వహించగా ఆళ్లగడ్డ మండలం చాగలమర్రి గ్రామానికి చెందిన దేవా అనే వ్యక్తి 4.21 లక్షలకు వేలం దక్కించుకున్నారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల తదుపరి టెంకాయల విక్రయాలకు గాను పెద్దపప్పూరు మండలం తిమ్మనచెరువు గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి 8.15 లక్షలకు వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు రామతులసి, దేవదాసు, రామకృష్ణ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడివర్కర్ల ధర్నా


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 10 ప్రభాతవార్త :** ఫేస్‌యాప్ రద్దు చేయాలని, అంగన్‌వాడీలకు నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ఎదుట అంగన్‌వాడివర్కర్లు, హెల్పర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, అద్దెబకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ మహబూబ్‌బాషకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడివర్కర్లు నిర్మల, శోభారాణి, నాగరత్న, పార్వతి, బావమ్మ, తదిరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం

### -మాళాపురం గ్రామంవద్ద జాతీయ రహదారిలో ఘటన


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతు వెంకటస్వామి

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త :** ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం మాళాపురం గ్రామంవద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన వెంకటస్వామి (60) దుర్మరణం పాలయ్యాడు, వెంకటస్వామి పొలంలో పని ముగించుకొని తన ద్విచక్రవాహనంలో ఊళ్లోకి వెళుతుండగా విడపనకల్లు నుండి ఉరవకొండ వైపునకు వస్తున్న లగేజీ వాహనం బలంగా ఢీకొంది. దీంతో రైతు వెంకటస్వామి తలపగిలిపోయి రక్తస్రావం అధికం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సుశీలమ్మ, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విడపనకల్లు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా మొదటి ప్రమాణ స్వీకారోత్సవం


కేక్‌కట్ చేసి తినిపించుకుంటున్న టీడీపీ నేతలు

**రామగిరి, జనవరి 10 ప్రభాతవార్త :** రామగిరి మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు మొట్టమొదటి సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రామగిరి మండల కేంద్ర తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యాలయంలో రామ్మూర్తి నాయుడు, డి.సుధాకర్, బడముద్దుల రంగయ్య, మారుతిప్రసాద్, ఎల్.శ్రీధర్‌నాయుడు, మజ్జిగ సుకన్య, బోయ మురళీ, అక్కులప్ప, డి.పోతన్న, విజయ్‌నాయక్, వెంకటరాముడు, గుర్రం శీన, సుబ్బు, ఎంపిటిసి శ్రీనివాసులు, కంచికుంట దుర్గా వడ్డేకన్నా, రఘురాములు, నరేంద్ర, పెనుబోలు కిరణ్, చంద్ర, గోపాల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుకొండ వైసిపి అరాచక పాలన

### - నారాలోకేష్‌ను కలిసిన పెనుకొండ టిడిపి బృందం


నారాలోకేష్‌ను కలిసిన పెనుకొండ టిడిపి బృందం

**రొద్దం, జనవరి 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ అధికారం వచ్చిన పుటి నుంచి పెనుకొండ నియోకవర్గంలో వైసీపీ అరాచక పాలన కొనసాగిస్తున్నారని శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోకజవర్గం టిడిపి బృందం మంగళవారం టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తనయుడు నారాలోకేష్‌ను కలిసి వైసిపి అరాచక పాలన గురించి వివరించారు. వైసీపీ అరాచక పాలన పార ద్రోలడానికి ప్రజల్లో వైసీపీ పాలన అచార విధానాలను తెలియజేసి ప్రజల్లో చైతన్యం నింపడానికి త్వరలో యువగళం పాదయాత్ర చేపట్టబోతున్నానని పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నారాలోకేష్ పిలుపు నిచ్చారు. నియోకవర్గంలో బి.కె పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించే యువ గళం పాదయాత్రకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తామని పెనుకొండ టిడిపి బృందం నారాలోకేష్‌కు తెలిపారు. అలాగే క్రింది స్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తలు కష్టాలు తెలుసుకున్నారు. కష్ట పరిస్థితుల్లో టిడిపి పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్త, నాయకులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరికృష్ణ, ఈడిగ నరసింహమూర్తి, నాగలూరు రాజు, శివ, కోగిర జయకృష్ణ, పెద్దిపల్లి అంజి, రాణా ప్రతాప్, కొల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వం

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని అందులో భాగంగానే జీఓ నంబర్ 1ను తీసుకొచ్చిందని జై భీమ్ భారత్ పార్టీ జిల్లా యూత్‌అధ్యక్షుడు రమావత్‌చందునాయక్ వాపోయారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో తమ అభిప్రాయాలను, వ్యతిరేకతను వ్యక్తులు, రాజకీయ పార్టీలు వివిధ రూపాల్లో తెలియజేసే హక్కు అందరికీ ఉంటుందని ఇందుకు ధర్నాలు, రాస్తారోకోలు నిరసనలు చేపట్టడం స్వాతంత్రానికి ముందు నుండి వస్తోందన్నారు. అయితే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేడు నియంతృత్వ ధోరణి అవలంభిస్తూ ఎవరూ రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలు, ప్రదర్శనలు, బహిరంగ సభలు పెట్టరాదని జీఓ 1ను తీసుకురావడం అనైతికమన్నారు. ఆయన ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పాదయాత్రలు, సభలు, సమావేశాలు బహుష ఆకాశంలో చేసి ఉంటారని ఎద్దేవా చేశారు. జీఓ 1ను వెంటనే ఉపసంహరించుకోవాలని చందా నాయక్ డిమాండ్ చేశారు.

## గ్రామీణ విద్యార్థి సిఎలో ప్రతిభ

### - అబినందించిన రాష్ట్ర టీడీపీఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి


అభినందిస్తున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

**అగళి, జనవరి 10 ప్రభాతవార్త :** అతను పల్లెలో రైతు కుటుంబంలో పుట్టిన 22 ఏళ్ల టిఆర్.దీపక్ అనే విద్యార్థి 22 సంవత్సరాలకే సిఎ కోర్సును మొదటిసారి ఉత్తీర్ణత సాధించి ఆ గ్రామానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వన్నెతెచ్చాడు. ఇతని విద్యాభ్యాసం గ్రామీణప్రాంతంలో జరిగింది. సిఎ గుంటూరు మాస్టర్ మైండ్స్‌లో ప్రథమ సారి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. సిఎ కోర్సులో ఒకేసారి ఉత్తీర్ణత సాధించడంచాలా కష్టం. తండ్రి త్యాగరాజు ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తూ, వ్యసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తండ్రి అష్టకష్టాలు పడి సిఎ కోర్సు చేర్పించినందుకు దీపక్ దానిని ఛాలెంజ్‌గా తీసుకుని మంచి ప్రతిభ కనబర్చి సిఎలో మొదటి సారి ఉత్తీర్ణత సాధించారు. అగళి మండలంలో సిఎ కోర్సు పూర్తిచేసిన ఏకైక వ్యక్తి. తల్లి మంగళ, తండ్రి త్యాగరాజు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్, అమరాపురం మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి తదితరులు దీపక్‌ను అభినందించారు. రాబోవు రోజుల్లో మరింత ఉన్నతస్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఆత్మహత్య తప్ప మరోమార్గం లేదన్న రైతుకు కౌన్సిలింగ్..!

### -జీవనరేఖ కాల్ సెంటర్‌కు ఫోన్ చేసిన ఆమిద్యాల యువ రైతు గిరియప్ప-సమస్యలు తెలుసుకొని పరిష్కారాలు సూచించిన ఆర్డీఓ నేతృత్వంలోని బృందం-ఆమిద్యాలకే చెందిన మరో ఇద్దరు రైతు కుటుంబాల సమస్యలపై ఆరా-ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయంలో సుదీర్ఘంగా కొనసాగిన విచారణ


వివరాలు తెలుసుకొంటున్న ఆర్డీఓ జె.రవీంద్ర నేతృత్వంలోని అధికారుల బృందం

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త :** వ్యవసాయం గిట్టుబాటు కాక పకృతి వైపరిత్యాలతో పంటలు చేతికందక అప్పులపాలైన తాను జీవించాలనుకోవడం లేదని తానకు ఆత్మహత్య తప్ప మరో మార్గం కనిపించడంలేదన్న ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామానికి చెందిన యువ రైతు కుమ్మర గిరియప్పకు మంగళవారం అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి నీకు తోడుగా ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉంటుందని ఆత్మస్థైర్యాన్ని నింపి బ్రతుకుపై భరోసా కల్పించారు. జిల్లా యంత్రాంగం, రెడ్స్ అనే స్వచ్ఛంధ సంస్థ చొరవతో ఇక రైతు ఆత్మహత్యలు వద్దు అన్న నినాదంతో నడుస్తున్న 'జీవన రేఖ' కాల్ సెంటర్‌కు కుమ్మర గిరియప్ప ఇటీవల ఫోన్‌చేసి తన సమస్యలను చెప్పుకున్న క్రమంలో ఉరవకొండ పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర నేతృత్వంలో అధికారుల బృందం అతనికి కౌన్సిలింగ్ నిర్వహించింది. వివరాల్లోకి వెళితే...ఆమిద్యాల గ్రామానికి చెందిన బాధిత గిరియప్ప అనే రైతు గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర, డీఆర్‌డీఏ ఏపీడీ ఈశ్వరయ్య, తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, ఏడీఏ పద్మజ, ఏఓ శశికళ, రెడ్స్ సంస్థ డైరెక్టర్ చెరువు భానుజ తదితరులతో కూడిన బృందంవద్ద తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరవు పెట్టాడు. తనకు సొంతంగా 4 ఎకరాలు, 2 ఎకరాలు పెన్నహోబిళం ఆలయ ఇనామ్ భూమి ఉండగా రెండు ఎకరాలను పీఏబీఆర్ లింక్ ఛానల్ నీటిని పైపులతో తీసుకొని సాగు చేస్తున్నానన్నారు. అయితే గత 4,5 సంవత్సరాల నుండి ప్రకృతి వైపరిత్యాలతో వేరుశెనగ, కాలువ కింద సాగు చేసిన మిరప పంట దిగుబడి గణనీయంగా తగ్గి పెట్టుబడులు కూడా తిరిగిరాలేదన్నారు. దీంతో గ్రామంలోని యూనియన్ బ్యాంకులో 1.5 లక్షలు పంట రుణం, ప్రైవేటు వ్యక్తుల నుండి తీసుకొని మరో 6 లక్షల రూపాయలు అప్పుందన్నారు. అప్పులెలా తీర్చాలన్న తీవ్రమైన ఒత్తిడితో తనకు దాదాపు 3 నెలల క్రితం పక్షవాతం కూడా వచ్చిందన్నారు. తన తండ్రి ఇదివరకే చనిపోగా తల్లి, భార్య ఇద్దరూ కూలిపనికి వెళుతున్నారని జీవనోపాధి కోసం ఏడాది క్రితం ఇంట్లో మగ్గం ఏర్పాటు చేసుకున్నానని అదే తమకు ఇపుడు అన్నం పెడుతోందని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, రాకెట్ల మాజీ సర్పంచ్ యం.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


హాజరైన బాధిత రైతులు, అధికారులు, తదితరులు

**ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబం, యత్నించిన రైతుకూ కౌన్సిలింగ్:**

ఆమిద్యాల గ్రామానికే చెందిన ఇదివరకే ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన మల్లికార్జున అనే రైతు కుటుంబంతోపాటు రెండు సార్లు ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన వెంకటేష్ అనే రైతుకు కూడా అధికారుల బృందం విచారించి వివరాలు సేకరించి కౌన్సిలింగ్ నిర్వహించింది. ఆత్మహత్య చేసుకున్న రైతు భార్య గంగమ్మ, కొడుకు వెంకటేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా తమకు 7 లక్షల రపాయలు సాయం అందిందని అయితే ఇప్పటికీ మరో 10 లక్షల అప్పు ఉందని వారి ఒత్తిడిలు భరించలేకున్నామని చెప్పారు. రెండు సార్లు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వెంకటేష్ అనే రైతు మాట్లాడుతూ ఆలయ భూమినే సాగు చేసుకొంటున్నానని వ్యవసాయం కోసం చేసిన అప్పులతో జీవించలేని పరిస్థితుల్లో ఉన్నానని వివరించాడు.

**పవర్‌లూమ్ మగ్గం, పాడిపశువులు ఇప్పించేందుకు చర్యలు:**

తనకు ఆత్మహత్య చేసుకోవడంతప్ప మరో మార్గంలేదన్న యువరైతు గిరియప్పలో కౌన్సిలింగ్ ద్వారా అత్మస్థైర్యాన్ని నింపామని జీవనాన్ని మెరుగుపర్చుకోవడానికి అవకాశాలను వివరించామని అతనికి త్వరలో రాయితీతో పవర్‌లూమ్‌ను, పాడిపశువులను ఇప్పించడానికి భరోసా ఇవ్వడం జరిగిందని గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర తెలిపారు. రైతులకు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రైతుకు పంట పెట్టే సమయంలో వ్యవసాయశాఖ ద్వారా ఉత్తమ వ్యవసాయ పద్ధతులను సూచించడం జరుగుతుందన్నారు. ఆత్మహత్య చేసుకున్న ఆదే గ్రామానికి చెందిన మల్లికార్జున భార్య గంగమ్మకు గ్రామంలో దుకాణం పెట్టుకోవడానికి ఆమెను స్వయం సహాయ సంఘంలో చేర్పించి జీవనోపాధి రుణం ఇప్పించడం జరుగుతుందన్నారు. ఆదే గ్రామానికి చెందిన వెంకటేష్ అనే రైతు ఇదివరకే రెండు సార్లు ఆత్మహత్యా యత్నానికి పాల్పడాడని అతను పాల వ్యాపారం చేసుకోవడం కోసం సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ వివరించారు.

## వైకేపీ ఆనిమేటర్ విధుల నుండి తొలగింపు

### -పోలీసులకు పిర్యాదు చేసిన బాబా మహిళా సంఘం సభ్యులు

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ క్రాంతి పతంలో పనిచేస్తూ సంఘానికి మంజూరు అయిన రుణ మొత్తాన్ని దిగమింగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆనిమేటర్ వహీదను విధుల నుండి తొలగించినట్లు డీఆర్‌డీఏ ఏపీడీ ఈశ్వరయ్య తెలిపారు. వహీద ఆనిమేటర్‌గానే కాకుండా లీడర్‌గా వ్యవహరిస్తున్న పట్టణానికి చెందిన గంగ గ్రామైక్య సంఘం పరిధిలోని బాబా మహిళా సంఘం సభ్యురాలు తనకు మంజూరు అయిన రుణం ఇవ్వకుండా వహీద వేదిస్తోందని వైకేపీ కార్యాలయం ముందు సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మంగళవారం ఏపీడీ ఈశ్వరయ్య స్థానిక కార్యాలయంలో విచారణ చేపట్టి ఈమేరకు ఆమెపై చర్యలు తీసుకున్నారు. ఏపీడీ మాట్లాడుతూ సంఘం డబ్బులు 7 లక్షల రూపాయలు దిగమింగినందుకుగాను పోలీసులకు కూడా పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కాగా బాబా మహిళా సంఘం సెకెండ్ లీడర్ సరోజమ్మతోపాటు సభ్యులు బీబీ, మాబుబీ, రబీయా, లక్ష్మిదేవి, జ్యోతి, రమ్యలు సైతం మంగళవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆనిమేటర్‌పై చర్యల నిమిత్తం పిర్యాదు చేశారు.

